

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

పేజీలు 8

గురువారం 3 అక్టోబర్ 2024


# మాయమైపోతున్న కుంటలు..?





## ఎఫ్టిఎల్ పరిధిలో అక్రమ వెంచర్లు, భవన నిర్మాణాలు

## చిన్న తరహా పరిశ్రమలు గత ప్రభుత్వ ఒత్తిడి మేరకే అనుమతులు



కొండాపూర్, మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి రెవెన్యూ శివారులో వెంచర్లు ఏర్పాటు చేశారు. మల్లవోని కంట, సర్వే నెం. 160, 161లో ఎఫ్టిఎల్ పరిధి కలుపుకొని 6ఎకరాలు కుంట ఉండేది. ఓ ప్రైవేట్ వెంచర్ 2017 ఏర్పాటు చేశారు. 6ఎకరాలు ఉన్న కంట ప్రస్తుతం 2 ఎకరాలు మాత్రమే మిగిలింది. కుంట చూట్టు రోడ్డు నిర్మాణం చేయడంతో పాటు ఎఫ్టిఎల్ పరిధిలో బహుళ అంతస్తూ నిర్మాణం చేశారు. వెంచర్ లకు రోడ్డు అసైన్డ్ భూమిలో ఉంది. వెంచర్ ఏర్పాటు చేసేటప్పుడే వార్త పత్రికలలో కథనాలు రాసిన అధికారులు స్పందించలేదు. బోజప్ప కుంట సర్వే నెం. 6, మైసమ్మ కుంట సర్వే నెం. 206,207, పోతి లింగయ్య కుంట సర్వే నెం. 228, 229, 230,231లో ఈ మూడు కుంట లలో చిన్న తరహా పరిశ్రమలు కూడా, మరో రెండు వెంచర్ లు కూడా ఉన్నాయి. ఎఫ్టిఎల్ పరిధి ఎంత ఉందని అధికారులను అడిగితే వివరాలు తెలుపకుండ దాట వేసే ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వ వత్తిడి మేరకే అనుమలిచ్చామని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పై స్థాయి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?



# హోంగార్డ్ గోపాల్‌కు... మెరుగైన చికిత్స

## చికిత్సకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ఏఐజి ఆసుపత్రిలో హోంగార్డ్ గోపాల్‌ను

## పరామర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : మల్కాపూర్ పెద్ద చెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో హోంగార్డ్ గోపాల్‌కు గాయాలు కావడంతో సంగారెడ్డి లోని ప్రముఖ ఆసుపత్రి కి తరలించడం జరిగింది .జిల్లా ఎస్పీ రూపేష్ ఆ ఆసుపత్రికి వెళ్లి హోమ్ గార్డ్ ను పరిశీలించి అతన్ని వెంటనే గచ్చిబౌలి లోని ఏజీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.బుధవారం ఏ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్ పరామర్శించారు. గోపాల్‌కు అందుతున్న చికిత్సపై వారు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వైద్యులు గోపాల్ త్వరగా కోలుకుంటారని, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు హోంగార్డు గోపాల్‌కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో , న్యూ రో సర్జన్ డాక్టర్లతోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి, గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వివరాలు 2లో

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన... డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి





వివరాలు 2లో



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద రాష్ట్ర పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు పంతులు, ప్రభాకర్, నాయిని తిరుపతి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు బాబా, కరుణాకర్, కీసర ప్రభాకర్, వెంకటేశం, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్ మేజర్ న్యూస్ :**

## జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణ

### అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణలో భాగంగా తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మున్సిపాలిటీ వార్డ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు.

వివరాలు 2లో

# జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణ



**మొదటి పేజీ తరువాయి**

బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టుటలో భాగంగా జిల్లాలోని సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మున్సిపాలిటీ వార్డు అధికారులకు డిజిటల్ ఫ్యామిలీ కార్డుసర్వే నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 3 వ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనే రేపు ఉదయం 10 గంటల నుండి సర్వే ప్రక్రియ మొదలు కావాలన్నారు. ముందుగా గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకుని ఆధారాలతో సిద్ధంగా ఉంటారని సర్వే నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ పరిశీలన మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా దాసరి హరిచందన (ఐఏఎస్) వారిని ప్రభుత్వ నియమించిందని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ఏ ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు.అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనిఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని చెప్పారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో ఇలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత మెదక్ జిల్లా మండల తాసిల్దారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ గోపాల్‌కు...
# మెరుగైన చికిత్స

**మొదటి పేజీ తరువాయి**

గోపాల్ కు పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు . గోపాల్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, ఆయన్ను పూర్తిగా కోలుకునే వరకు అన్ని సౌకర్యాలు అందిస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారిచే నిత్యం పర్యావేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన...
# డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ పోతన్ పల్లి గ్రామంలో బుధవారం యం నందు, యువ క్రికెట్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మాధ్వర్ జీపికి సంబందించిన నాయకులు సలావుద్దీన్ సట్టి నగేష్, కట్ట సంగమేష్ ,శ్రీనివాస్ శివరాజ్, సర్ధార్,డప్పురి నర్సయ్య గ్రామానికి సంబందించిన యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ బిక్ష పెట్టిన హన్మంతరావుపై విమర్శలా...?

## ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మటాష్...!

## ప్రతాప్ రెడ్డీ... దమ్ముంటే " మైనంపల్లి"ని అడ్డుకో

### డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ :-రాజకీయ బిక్ష పెట్టిన మైనంపల్లి హన్మంత రావును మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించడం సిగ్గుచేటని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన అప్పటి డిసిసిబి చైర్మన్ ఎలక్షన్ రెడ్డిని కాదని 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతాప్ రెడ్డికి టిడిపి టికెట్ ఇప్పించిన ఘనత మైనంపల్లికి దక్కుతుందని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న రాజకీయ గురువు హన్మ%శీ%త రావును విమర్శించడానికి మనసెలా వచ్చిందని నిలదీశారు. మైనంపల్లిని అడ్డుకుంటామని పేర్కొంటున్న ప్రతాప్ రెడ్డికి దమ్ముంటే రావాలని, అక్కడే చూసుకుందామని సవాల్ విసిరారు. గజ్వేల్ నియోజకవర్గానికి రూ 170 కోట్లు మంజూరయ్యాయని తప్పుదోవ పట్టిస్తున్న ప్రతాప్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి, ఫైనాన్షియల్ సాంక్షన్ చూపించాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రొసీడింగ్ తో మభ్యపెట్టగా, గత ప్రభుత్వంలో ఇలాంటి ప్రొసీడింగులు ఇచ్చి తప్పుదోవ పట్టించినట్లు ఎద్దేవా చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాల్సిన అప్పటి సీఎం కేసీఆర్ అవేమీ పట్టించుకోలేదని స్పష్టం చేశారు. నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించక పోవడంతో బాధితులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ రేకుల షెడ్లలో నివాసముంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతాపరెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ



పార్టీ భూస్థాపితం అవుతుందని, అందుకుగాను టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పరిస్థితిని గుర్తు చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో 806 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు సిద్ధంగా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగా నిరుపేద కుటుంబాలకు ఇవ్వలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మామ కేసీఆర్, అల్లుడు హరీష్ ల మధ్య తగువు పెట్టే ప్రయత్నం చేసిన సంఘటన గజ్వేల్ ప్రజలకు తెలిసిందేనని, అప్పుడే ప్రతాప్ రెడ్డి నీచ సంస్కృతిని ప్రజలు అర్థం చేసుకొని తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల బాధ్యులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మోహన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా గ్రామాభివృద్ధికి పాటుపడదాం

## పర్యావరణ ఉద్యమకారుడు దండే రమాకాంత్
## గ్రామాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

జిన్నారం మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిన్నారం మండలం కాజిపల్లి గ్రామస్తులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు. బుధవారం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పర్యావరణ ఉద్యమకారుడు దండే రమాకాంత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కర్తవ్యం బద్ధులై గ్రామాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు విభేదాలను రాజకీయ పార్టీలకు అతీతంగా కార్యాచరణ ప్రకటించారు. గ్రామంలో నీటి ఎద్దడిని తగ్గించి వరదలను నిరోధించాలన్నారు. వ్యవసాయ భూమిని రక్షించి నేలకోతను నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. నీటి కాలుష్యాన్ని నివారించి సురక్షితమైన తాగునీటిని వృద్ధి చేసుకోవాలని సూచించారు. స్థిరమైన



నీటి నిర్వహణ పద్ధతులను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరి సమిష్టి ప్రయత్నాల ద్వారా ఇది సాధ్యపడుతుందని గ్రామాభివృద్ధిలో ఐక్యతే ప్రధానంగా అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, మాజీ ఎంపిటిసి భార్గవ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ బీమేజర్ న్యూస్ : తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని బుధవారం ఆర్డిఓ కార్యాలయ ఆవరణంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంగా ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు, భారతదేశంలో గాంధీ చేసిన సేవలను పక్కన ఉంటే, రెండవది ప్రపంచ దేశాలు కూడా గాంధీజీ స్ఫూర్తిని తీసుకొని అమెరికాలో కూడా నల్ల జాతుల వారు హక్కుల కోసం పోరాటం చేసి, గాంధీ చేసిన సేవలను ఇతర దేశాలు కూడా స్ఫూర్తిని తీసుకున్నాయని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నర్సింలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు...

● జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అర్బన్ వార్డు,గ్రామ పంచాయతీ ఎంపిక ● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 02)ః రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో ఒక అర్బన్ వార్డు, మరియు గ్రామా పంచయతీని పైలెట్ ప్రాజెక్ట్ గా సర్వే బృందాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కల్లెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, మర్పల్లి, యాలాల్ ,దోమ మండలాల ఎంపిడిఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార పర్యవేక్షక బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండలాల్లో ఏర్పాటు చేసిన బృందాలకు శిక్షణ కార్యక్రామాలు నిర్వహించాలని, శిక్షణకు ఎంపిక చేసిన సిబ్బంది అందరు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో సర్వేను ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు డిజిటల్ కార్డు కు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ క్రింద వార్డు, గ్రామా పంచాయతీలలో పూర్తిస్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించిన పరిశీలన మొత్తం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ అంశాన్ని అదనపు కలెక్టర్‌లు,ఆర్ డి ఓ లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డు కోసం ఏర్పాటు చేసిన వారికీ శిక్షణ ను ఇచ్చామని అన్నారు. ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సర్వే కు వెళ్ళే విధంగా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సర్వే అంగన్వాడి టీచర్లకు తెలిసి ఉంటుందని,వారి సహకారం తీసుకోవాలని,కుటుంబ ఫోటో ఎక్కడ కూడా మిస్ కాకుండా చూసుకోవాలని ,డేటా లో పూర్తి వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమానికి జూమ్ కాన్ఫరెన్సు ద్వారా జిల్లా స్పెషల్ అధికారి డి. దివ్యా పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సబ్ కలెక్టర్ తాండూర్ ఉమా శంకర్ ప్రసాద్,ఎంపిడిఓలు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన అహింసా మార్గాన్ని ఎంచుకోవాలి

● పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ● పరిగి సబ్ జైలులో గాంధీ జయంతి సందర్బంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 02)ః ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన అహింసా మార్గాన్ని ఎంచుకోవాలని పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా పరిగి సబ్ జైల్ లో జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి మరియు పరిగి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డా. ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పుట్టుకతోనే ఎవరూ నేరస్తులు కారని వారి చుట్టూ ఉన్న పరిస్థితులు వారిని నేరస్తులను చేస్తాయని ముఖ్యంగా చెడు స్నేహాలు చేయరాదని మంచి వారితో స్నేహం మంచికి దారి తీస్తుందని చెడ్డవారితో స్నేహం చెడుకు దారితీస్తుందని అన్నారు. తన కోపమే తనకు శత్రువు తన శాంతమే తనకు రక్ష అని ప్రతి ఒక్కరూ ఓర్పు సహనాన్ని కలిగి ఉండాలన్నారు. క్షనికావేషంలో చేసే చిన్న చిన్న తప్పులు తీవ్ర నష్టాలను కలిగిస్తాయని క్షణికావేశంలో చేసిన తప్పులు నేరాలు కావని వాటిని పునరావృతం చేయడం నేరమని ఇతరులకు సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతనం జైలు సూపరిండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.... జైళ్ళలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందని ముఖ్యంగా నాణ్యమైన భోజనం, చదువు రాని ఖైదీలకు చదువు నేర్పించడం, బ్యాంకు ఖాతాలు లేని ఖైదీలకు బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవా సంస్థ ద్వారా బెయిలు మంజూరు చేయించడం, శారీరక ఆరోగ్యం కోసం పి టి పరేడ్, యోగ చేయించడం, వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించడం మరియు మానసిక ఉల్లాసం కోసం గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఖైదీలకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది హెడ్ వార్డర్ విశ్వనాధ రావు,వార్డర్స్ శ్రీను, పరమయ్య, హరి కృష్ణ, విద్యా వాలంటీర్ చుక్కాని బాబు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దార్థ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02)ః వికారాబాద్ పట్టణం లోని సిద్ధార్థ స్కూల్ లో సద్దుల బతుకమ్మ సంబురాలను బుధవారం చాలా సందడిగా జరుపుకున్నారు. విద్యా శాఖ ఆదేశాల మేరా బుధవారం నుండి ఈ నెల 14వరకు దసరా సెలవులు ప్రకటించడంతో బతుకమ్మ తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ప్రారంభించినట్లు పాఠశాల యాజమాన్యం వేణు గోపాల్ రావు, బదరినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రిన్సిపాల్ మంజుల జాదవ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి పిల్లలకి మన సంస్కృతి, సంప్రదాయాలు అలవాటు కావాలి, శక్తి బతుకమ్మబతుకమ్మ పండుగ త్యాగాల నేపథ్యం నుంచి పుట్టింది. అందుకే బతుకమ్మ పాటలు చాలావరకు త్యాగానికి సంబంధించినవే ఉంటయి. ప్రాచుర్యంలో ఉన్న ప్రతీ కథలోనూ బతుకమ్మ ఆత్మబలిదానం చేసుకుంటుంది. చెరువు గండి పూడ్చడం, ఊరిని కాపాడటం.. ఇలా ప్రతి కథ నేపథ్యంలోనూ ఆడబిడ్డల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నమే ఉంటుంది. అందుకే బతుకమ్మను మహాలక్ష్మి అవతారంగా చెప్తుంటరు. బతుకమ్మ అంటే శక్తిగా కొనియాడుతరు. అందుకేనేమో ఎప్పుడూ లేనంత సంతోషంగా, ఎన్నడూ చూడనంత శోభాయమానంగా ఆడబిడ్డల మొఖాలు బతుకమ్మనాడు కనిపిస్తుంటయి. అప్పుడు, ఆ క్షణాన వాళ్ల పాటల్లో స్వచ్ఛమైన హృదయం ప్రతిబింబిస్తది. ఇప్పుడు ప్రారంభమే బతుకమ్మతో చేస్తున్నంగానీ పూర్వం పూజ బొడ్డెమ్మతో పండుగను మొదలుపెట్టేటోళ్లు. పుట్టమన్ను తెచ్చి బొడ్డెమ్మను చేసి పెత్తరమాసనాడు బతుకమ్మ పండుగను మొదలుపెట్టి తొమ్మిదిరోజుల తర్వాత 'ఘనమైన పొన్నపువ్వే గౌరమ్మా.. గజ్జెలా వడ్డాణమే గౌరమ్మా' అని ఘనంగా సాగనంపే సంస్కృతి ఈ పండుగకు ఉంది అన్నారు.



# గాంధీజీ ప్రపంచానికే ఆదర్శం...

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ● కలెక్టరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 02)ః భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని, స్వచ్ఛత కు పేరుగాంచిన మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలలో,గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావ రణాన్ని పరిరక్షించాలన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ఎస్సి కార్పోరేషన్ ఈడి బాబు మోజేష్ ,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళికి ఘన సన్మానం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామసభ నిర్వహించిన సందర్భంగా, మూడుసార్లు, జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు గ్రహీత చంద్రమౌళికి గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విధి నిర్వహణలో చక్కటి ప్రతిభ కనబరిచి మరిన్ని ఉన్నతమైన అవార్డు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎల్లమ్మ, టీఏ నరేష్, మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ జలీల్, మాజీ సర్పంచ్ మొగులయ్య, గ్రామస్తులు సాయన్న, రేషన్ డీలర్ చిన్నయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః కుల్కచర్ల మండల వ్యాప్తంగా బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సత్యం, అహింస, ధర్మం అనే నినాదాలతో భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు మహాత్మా గాంధీ అసత్యాన్ని వీడనాడి సత్యాన్ని చేతపట్టి ధర్మ మార్గంలో నడిచి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన గొప్ప నేత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లాలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే షురూ

- పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పక్కా ప్రణాళికతో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే అమలు
- ఇందుకుగాను జిల్లాలో( 11) బృందాల ఏర్పాటు.
- డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలిలి
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ఉద్దేశించి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు. సర్వే చేపట్టడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ మెదక్ జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెదక్, నర్సాపూర్ ఈ సర్వే చేపట్టేందుకు ఒక్కో బృందంలో (04) అధికారులు చొప్పున 11 బృందాలు సీనియర్ అధికారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మెదక్ జిల్లాలో శంకరంపేట ఆర్ మండలం కామారం గ్రామంలో, మెదక్ మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ -20 దేహెరా మున్సిపాలిటీ పరిధిలో , నర్సాపూర్ నియోజకవర్గంలో గొల్లపల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో వార్డ్ నెంబర్ 8 హనుమాన్ వీధి ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ప్రారంభిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహణ 11 బృందాలు అత్యంత పారదర్శకంగా ఈ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ సర్వే నిర్వహణకు వచ్చిన బృందాలకు ప్రజలు వారి కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు అధికారులకు సమగ్రంగా అందజేయాలని చెప్పారు.ఈ డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేకు విజయవంతంగా నిర్వహణకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు.

# మల్కాపూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ నడిబొడ్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని, ఆయన ఆశయసాధన కోసం ప్రతి యువకుడు ఆయన అడుగుజాడల్లో పయనించాలని తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి అరుణ, బిఆర్ఎస్ నాయకుడు పల్లెపాటి స్వామీలు పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకం పై నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్తులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్,ఈ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ, వివో ఏ సంతోష, అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఆశ వర్కర్ ఇందిరా, మేకిన్ యువత, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రపంచంలో పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ

**చేగుంట ఎంఈఓ నీరజ**



చేగుంట :మేజర్ న్యూస్::ు ప్రపంచంలో పువ్వులను పూజించే ఏకైక పండుగను తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు మాత్రమే జరుపుకునే "బతుకమ్మ" పండుగని చేగుంట ఎం.ఈ.ఓ నీరజ అన్నారు. మంగళవారం చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ఆమె పాల్గొని, విద్యార్థిని లతో పాటు ఉపాధ్యాయురాళ్ళతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ నీరజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా వెలుగొందుతున్న పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. దసరా సెలవులకు ముందు పాఠశాలలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థులలో తెలంగాణ ప్రజల జీవనంలో భాగమైన సంప్రదాయాలు అలవడుతాయని అన్నారు. దాంతో పాటు పండుగల ప్రాధాన్యతను కూడా వారు తెలుసుకోవడానికి వీలవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు ఎంతో సంతోష, సంబురాలతో జరుపుకునే ప్రత్యేకమైన వేడుకే బతుకమ్మ అన్నారు. అడవులలో, పొలాలలో దొరికే పూలను తెల్లవారుజామునే తెచ్చుకొని గ్రామ గ్రామాన, వాడ వాడలో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మ రూపంగా భావించి మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతారని అన్నారు. అత్తవారి ఇండ్లలో ఉన్న ఆడపడుచులంతా పుట్టింటికి వచ్చి కుటుంబ సభ్యులతో సంతోష, సరదాల తో సంబురాలుగా చేసుకోవడం ఆనవాయితగా వస్తోందన్నారు విద్యార్థినిల తో కలిసి ఆడుకోవడం తమ పిల్లలతో, తోబుట్టువులతో, బంధువులతో బతుకమ్మ ఆడుతున్నట్లుగా ఉందన్నారు. ఈ సంబరాలలో చేగుంట పాఠశాల ఉపాధ్యాయులు రఘుపతి, రాజేశ్వర్ ,సుధాకర్ రెడ్డి, సురేందర్ ,చల్లా లక్ష్మణ్ ,మనోహర్ రావు, వెంకటేష్, రమ, శారద ,రమాదేవి, సరస్వతి, రేఖ, శృతి, భవాని, ఉమామహేశ్వరి, శ్రీ వాణి,ఉమా, విజయ లతా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కో ఆప్షన్ పైసల్ జన్మదిన వేడుకలు



ఆందోల్ మేజర్ న్యూస్ ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎండి పైసల్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిక్షపతి ఫైజల్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు సోహెల్, మారుతి, ఏజాజ్ లు ఉన్నారు. అంతకు ముందు పట్టణంలోని ఎన్ టీ ఆర్ గ్రౌండ్ లో స్నేహితులతో కలసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

# తూప్రాన్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాలు

**ముస్తాబైన మహంకాళి దేవాలయం...**

**26 సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలు ..**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి దేవాలయంలో గత 26 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేదంగ నిర్వహిస్తున్నారు 3వ తేదీ నుండి 13వ తేదీ ఆదివారం వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవ తేదీ అఖండ దీపారాధన గణపతి పూజ స్వస్తివాచనము స్థాపిత దేవత హెూమాలు చండీయాగము గణపతి హెూమం లఘు పూర్ణాహుతి సాయంత్రం గోపూజ మరియు నాలుగో తేదీ శుక్రవారం అష్టోత్తర శత మణిద్వీప వర్ణన పారాయణం విశేష పూజ 5వ తేదీ శనివారం రుద్ర స్వాహాకార పూర్వక మహా చండీయాగం మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్న ప్రసాదం అనంతరం రాత్రి గీతా స్కూల్ వారిచే సాంస్కృతి కార్యక్రమాలు ఆరవ తేదీ ఉదయం 9 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవ వారి ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించబడును ఏడవ తేదీ ఉదయం 10 గంటలకు మహా లింగార్చన.. 8వ తేదీ 8వ తేదీ ఉదయం పూజ సాయంత్రం సహస్ర దీపాలంకరణ 9వ తేదీ బుధవారం సాయంత్రం శాంకాంబరి అవతారం రాత్రి మూలా సరస్వతి పూజ చెప్పనుబోకు పదవ తేదీ గురువారం సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవం 12వ తేదీ శనివారం అమ్మవారికి పూజ రాజరాజేశ్వరి మాత పూజ దసరా ఉత్సవం రాత్రి 7 గంటలకు దుర్గాభవాని యూత్ వారిచే తుపాకులచే మల్లె చెట్టు పాము కార్యక్రమం నిర్వహించబడును 13వ తేదీ ఆదివారం 11 గంటలకు భక్తజన సందోహంతో అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించబడును.

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళలర్పించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి




రామచంద్రపురం మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మ్యాక్ సొసైటీ కాలనీ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .వారు మహాత్ముడు గొప్పతనాన్ని స్మరించుకున్నారు. సమ సమాజ స్థాపన కోసం మహాత్మా గాంధీ తపించారని పేర్కొన్నారు .కార్పొరేటర్ మాట్లాడుతూ స్వతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్ర నేటి తరాలకు ఆదర్శమని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీ డైరెక్టర్లు,బి.అర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఎమ్మెల్యే ఘన నివాళి



పటాన్ చెరు మేజర్ న్యూస్. : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని.. నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . అనంతరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, అప్జల్, తదితరులు.

# అహింసా పద్ధతిలో మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు తనకోసం మహాత్మా గాంధీ

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : అహింసా పద్ధతిలో మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు, ఈ దేశం గర్వించదగ్గ వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ హాలులో జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ జయంతిని ఉద్దేశించి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవి అస్తమించే బ్రిటి సామ్రాజ్యాన్ని ఎదిరించి సత్యాగ్రహం , అహింసా పద్ధతులు ద్వారామన దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహానీయుడన్నారు. భారతదేశం విభిన్న వైవిధ్యం కలిగిన దేశంగా అనేక జాతులు మతాలు కులాలు సంస్కృతుల సమ్మేళనంతో ఉన్నా కూడా అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చిన వ్యక్తి అన్నారు. గాంధీజీ రచనలు కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్యం కావాలని చెప్పారు.ఆయన రచించిన పుస్తకాలు చదవడం ఉపన్యాసాలు వినడం ద్వారా స్ఫూర్తి ని పొందవచ్చు అని చెప్పారు.మన దేశం సుభిక్షంగా ఉండటానికి కారణం ఎందరో మహానీయుల త్యాగ ఫలితమే అని కొనియాడారు.ప్రస్తుత యువత ఉద్యోగులు గాంధీజీ రచనలు చదివి నేటి సమాజానికి చైతన్య పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందల శ్రీనివాస్





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం యందు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అధ్యక్షతన గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు మెమొంటోళ్లు అందజేశారు, శానిటేషన్ విభాగం యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్కర్లకు ఉత్తమ ఎంప్లాయ్ గా అవార్డులు అందజేశారు, తదనంతరం తూప్రాన్ పట్టణంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు,16వ వార్డు వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మైనుద్దీన్ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, శ్రీశైలంగౌడ్ భగవాన్ రెడ్డి, కొడిప్యక నారాయణ గుప్తా. జిఎంఆర్ సంస్థ అధికారులు.కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, బొల్లునాగులు విద్యార్థులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య , మధు, నాగరాజు ,వార్డ్ ఆఫీసర్లు జవాన్లు ఇర్ఫాన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు,

# జాతిపితకు కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి



అమీన్ పూర్ మేజన్ న్యూస్. బీ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో బ్రిటిష్ పాలకులతో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం అందించిన గొప్ప మహనీయుడు, భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అమీన్ పూర్ పట్టణంలోని పెద్ద చెరువు దగ్గర గల గాంధీ విగ్రహానికి అమీన్ పూర్ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గాంధీజీ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకొని, పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ కౌన్సిలర్ మున్నా మరియు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులు దండు రమేష్ యాదవ్, మహ్మద్ సలీం, ఆలయ ధర్మకర్తలు లక్ష్మీకాంతరావు, ఎల్వర్తి మల్లేష్ యాదవ్, దీపక్ గౌడ్, ఆశగారి లక్ష్మణ్, జనుముల శ్రీనివాస్ మరియు సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, బిక్షపతి, కారుపోతుల మహేష్ గౌడ్, చుక్కారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బిల్లీ శ్రీనివాస్ యాదవ్, అమీన్పూర్ శ్రీనివాస్, అనిల్ గౌడ్, సత్తన్న, బైసా కృష్ణ, మహేష్ ముదిరాజ్, ఉమా శంకర్, అశోక్, సుధాకర్, సైదిరెడ్డి, గోపాల్, వెంకట్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గీతంలో ఘనంగా 155వ గాంధీ జయంతి



పటాన్ చెరు మేజర్ న్యూస్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతిని నిరాడంబరంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ బోధించిన అహింస, సత్యం, సరళతల శాశ్వతమైన వారసత్వం, ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ప్రతిధ్వనిస్తూనే ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. మన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను గౌరవించే సంస్మరణ వేడుకలుగా దీనిని నిర్వహించారు. ఆయన అహింస తత్వశాస్త్రం భారతదేశ స్వాతంత్ర్య పోరాటాన్ని మార్చడమే కాకుండా సామాజిక న్యాయం, శాంతి కోసం ప్రపంచ ఉద్యమాలను ఎలా ప్రేరేపించిందో గీతం వర్సిటీ ఉన్నతాధికారులు నొక్కి చెప్పారు. ఐక్యరాజ్య సమితి అక్టోబరు 2వ తేదీని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా గుర్తించిందని, ఇది గాంధీ ప్రపంచవ్యాప్త ప్రభావాన్ని మరింత సుస్థిరం చేస్తోందని వారు పేర్కొన్నారు.గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రెజా, పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఏ.రామారావు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బందన్ కుమార్ మిశ్రా, గీతం ఎస్టేట్ అధికారి డీవీవీ మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి ప్రపంచంలో గాంధీజీ బోధనల ఔచిత్యాన్ని ఈ సందర్భంగా వారు నొక్కి చెప్పారు.



# దేశానికి దార్శానికుడు మహాత్ముడు

## ఘనంగా జోగిపేటలో గాంధీ జయంతి వేడుకలు



అందోల్ మేజర్ న్యూస్ : ఆహింస మార్గంలో ఉద్యమం చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహాత్ముడు భారతదేశానికి దార్శానికుడు అయ్యాడని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, రంగా సురేష్లు ఉద్ఘటించారు. బుధవారం రాజనర్సింహ కాంగ్రెస్ భవన్లో బాపూజీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన ఆమరణ దీక్ష, ఉప్పు సత్యాగ్రహము, క్విట్ ఇండియా లాంటి అనేక ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి చిరస్మరణీయుడయ్యాడని పేర్కొన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు,. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, గుర్రపు కృష్ణ, రాజశ్టేఖర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాయికోడ్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నాడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సత్య గ్రహమే ఆయుధంగా మార్గంలో పోరాడి ప్రజల భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు ఈయొక్క కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, శశిధర్, సతీష్ కులకర్ణి, డాక్టర్ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ యాదన్న, కారోబార్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్నా పట్టించుకోని అధికారులు

- 15 రోజులలో సమస్యను పరిష్కరిస్తాము
- తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప
- తాండూరు పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల



తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 02 ):తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ నుండి తాండూరు వెళ్లే మార్గంలో అతిక లారీలు రావడంతో రోడ్డు గుంతల మయం అవ్వడంతో దుమ్ము ధూళితో సతమాతమవుతున్నామని దుకాణ యజమాన్యులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించేందుకు పూనుకోవడంతో తెలుసుకున్న తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్ని నాగప్ప, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీలాల వారితో మాట్లాడుతూ..... తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి 15 రోజులలో రోడ్లపై ఉన్న గుంతలను ప్యాచ్ వర్కర్ ను చేయిస్తామని గత వారం రోజుల క్రితం మాట ఇచ్చారని దసరా పండుగ అయిన వెంబడి ఈ పనులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.దుకాణ సముదాయ యజమానులు సహకరించాలని పేర్కొన్నారు.గత నెల రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో పనులు చేయలేకపోయారని కాంట్రాక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు తెలిపారు.దీనితో దుకాణ సముదాయ యజమానులు 15 రోజులలో సమస్యను పరిష్కరించని ఎడల భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు.టీబీ, దగ్గు, దుమ్ము దుళితో రావడంతో అనారోగ్యం పాలవుతున్నామని పేర్కొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు. ఈ సందర్బంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని,





ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునఃసమీక్షించుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల,ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్,శంకర్రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో పంచాయతీ కార్మికులకు సన్మానం

- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలకం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల,మేజర్ న్యూస్(అక్టోబర్02):గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని(ఎంపీఓ) పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా కార్మికులు నిరంతరం కృషి చేస్తారని గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్మికులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ఆనందం,కృష్ణయ్య గౌడ్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్,వివిధపార్టీల నాయకులు ఆంజనేయులు,ఎల్లయ్య, రవి చందర్,రాజు, రామచంద్రయ్య,అంగన్వాడి టీచర్లు, పంచాయతి కార్మికులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.







# గాంధీజీ విశ్వానికే ఆదర్శం

- ఎస్పీ కె.నారాయణ రెడ్డి
- ఎస్పీ ఆఫీస్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 02)ఃగాంధీజీ విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.

బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ....భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని, కావున ప్రతి ఒక్కరు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,ఆర్ఐ డేవిడ్,ఆర్ఎస్ఐలు,డిపిఓ సిబ్బంది,ఏఆర్,క్యూఆర్‌టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

- వ్యాపారస్తులు తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- తాండూర్ రూరల్ సిఐ ఎన్.అశోక్



తాండూర్ రూరల్ ,మేజర్‌న్యూస్(అక్టోబర్ 02) : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.అశోక్ అన్నారు.బుధవారం సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ....తాండూరు డివిజన్ పరిధిలోని యాలాల్, కరణ్ కోట్, బషీరాబాద్, పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో చౌరస్తాలలో, రద్దీగా ఉండే ప్రదేశాలలో, దుకాణ సముదాయాలలో సీసీ కెమెరాలు ఆమార్చడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకున్న సీసీ కెమెరాల్లో రికార్డు అవుతుందని వాటి ద్వారా నేరాలకు పాల్పడే వారిని సులభంగా పట్టుకొని కేసు ఛేదించేందుకు ఎంతగానో తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు.ఆలయాల ఆవరణల్లో చోరీలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,

దొంగతనాల నియంత్రణకు రూరల్ సర్కిల్ పరిధిలోని వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు.

## బొంపల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02)ః బొంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో యందు జాతీయ జెండా ను ఎగరేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మీన .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు అని ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగింది.. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం ఎంతో ఇబ్బందులు గురి అయ్యారుని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, రాము,భాషేర్,రమేష్, హైమద్,ప్రభు,రమేష్,ఫరెద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మండలం కేంద్రంలో సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో స్వతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారికీ ఘన నివాళులు అర్పించారు మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త,సామాజిక కార్యకర్త, రచయిత భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయవాద ఉద్యమానికి నాయకులుగా మారారు.గాంధీ తన సిద్ధాంతానికి అంతర్జాతీయంగా గౌరవించబడ్డాడు..రాజకీయ, సామాజిక పురోగతి సాధించడానికి అహింస నిరసననే( సత్యాగ్రహం ) అని తెలిపారు.. దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురిచ్చి జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలన్నారు.గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాలకులు కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,ఉద్యక్షులు మోహిజ్, కార్యదర్శి హైమద్,సహాయ కార్యదర్శి గొల్ల చందు అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్‌తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్త : ఎస్ఐ శంకర్



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మండలం పరిధిలోని ముకుందాపూర్ జక్కేపల్లి,బెన్నూర్, గిర్జాపూర్ గ్రామలలో ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ...సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులనుదోచుకుంటున్నారు.సైబర్ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. దాంతో పోలీసులు అప్రమత్తమై నేరాలపై దృష్టి పెట్టారు.ప్రజలు, విద్యార్థులు,యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అనవసర లింక్‌లను క్లిక్ చేయడం వల్ల కలిగే అనర్థాలు,నష్టాలపై వివరిస్తున్నారు.గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని,ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు.టోల్ ఫ్రీ నంబర్ -1930 ఆన్‌లైన్ మోసాలే కాకుండా సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసులు గ్రామాల్లో,పాఠశాలు,కళాశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. పోలీస్ సిబ్బంది గ్రామాలకు చెందిననాయకులు ప్రజాప్రతినిలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్ముని త్యాగం మరువలేం

యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మండలం కేంద్రంలో జాతిపిత మాత్మ గాంధీ చిత్రపటానికి స్థానిక తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్ ఆవరణంలో వివిధ గ్రామలలో ఘనంగా నివాళులు అర్పించారు,దేశ స్వాతంత్రం కోసం మహాత్మ గాంధీ చేసిన త్యాగాలను, కృషిని ఎవ్వరు మరువలేరని అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని అన్నారు. ఆయన మార్గం,త్యాగం,కృషి ఎన్నటికి మరువలేదని అన్నారు.గాంధీజీ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు.జుంటుపల్లి,అగ్గనూర్, పగిడిపల్లి,గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాలో కార్యదర్శులు సునీల్ కుమార్,ఉదయ్,రమాదేవి మాజీ సర్పంచులు పారిశుధ్య కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## వ్యాస రచనలో ప్రతిభ కనబర్చిన దోమ జిల్లా పరిషత్ విద్యార్థులు




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 02)ః వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబర్చిన దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.సోమవారం పాఠశాలలో వన్య ప్రాణుల సంరక్షణపై నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలలో దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి కె. సంధ్య, ద్వితీయ బహుమతి జి. హరీష్ కుమార్, తృతీయ బహుమతి జి. అంకిత్ రావ్, డ్రాయింగ్ లో ఆర్. అజయ్ కుమార్ కు జిల్లా పాలనాధికారి సమీక్రుత భవనంలో జిల్లా అటవీ శాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల జి.హెచ్.యం ఆంజనేయులు మాట్లాడుతూ మండల స్థాయిలో మా పాఠశాల నుండి విద్యార్థులు చాలా మంచి ప్రతిభ కనబరిచారని,ఇది పాఠశాల ఉఫాధ్యాయుల సమీక్రుత కృషి అని కొనియాడారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మండలంలోని చేల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ దగ్గర మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించరు. ఈ సందర్బంగా ఆయన చిత్ర పాఠానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా గ్రామ సభ నిర్వహించారు. సమస్యల గురించి పరిష్కరించే విధంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజి రైతు సమన్వయ జిల్లా నెంబర్ మల్లేశం మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ జడ్పీటీసీ పకిరప్ప, లింగప్ప, మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ అల్లాపురం రమేష్, కోస్గి రామకృష్ణ కోస్గి లక్ష్మప్ప, రీపోటర్స్ రాజప్ప, శేఖర్, హన్మంతు, శ్యామ్ సుందర్ మాజీ వార్డ్ మెంబెర్స్ సుంకరి శ్రీనివాస్, కే నరేష్, యు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

### యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః మండలం కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ... గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని,స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ జీ పాత్ర మరువలేనిదని పలువురు పేర్కొన్నారు.గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పలువురు పేర్కొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యాలాల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ నాగారం పాండు గౌడ్,కమ్మరి శేఖర్, అన్నారం రాజు, భాస్కరా చారి,రాపోలు రాములు,కిషన్ రావు,దుర్కి నర్సిములు,ఉప్పరి బాలరాజ్, దుర్కి శివకుమర్,పొస లాలూ, కరాటే చిన్న,గాండ్లచంద్ర కాంత్, మన్సూర్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉప్పలి బుగప్ప గ్రామస్థులు,అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సహాయం



బషీరాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః బషీరాబాద్ మృతుని కుటుంబానికి తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డి(బీఎస్ఆర్) చేయూత అందించారు. తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం క్యాద్గిరా గ్రామానికి చెందిన హరిజన్ కాశప్ప అనారోగ్యంతో మరణించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండు రోజులుగా మృతదేహాన్ని ఇంట్లో ఉంచుకుని బాధపడుతున్నారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి తన సన్నిహితుల ద్వారా కుటుంబానికి చేయూతనందించారు. మృతుని అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఇందుకు కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు ఉన్నారు.

## జిల్లా స్థాయి క్రీడాలకు చౌడాపూర్ విద్యార్థులు ఎంపిక




చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 02)ః :పరిగి జోనల్ స్థాయిలో ఘత వారం రోజుల క్రితం జరిగిన వివిధ క్రీడల్లో చౌడాపూర్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. కబడ్డీలో రాజు, జశ్వంత్, అనూష, కావేరి, అక్షర, దీక్షిత.. ఖో-ఖో లో..ఎండీ అఫ్ఫాన్,చందన..400మీ రన్నింగ్ లోఆదిత్య,జశ్వంత్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.

ఈ సందర్బంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,పాఠశాల పిడి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో దేశానికి

## స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీ

### వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ఉదారి కృష్ణ ముదిరాజ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 02): మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉదారి కృష్ణముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా వెంకటాపూర్ గ్రామం తెనుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణముదిరాజ్ మాట్లాడుతూ అహింస, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని అన్నారు. జాతిపిత ఆశయలను గుర్తుచేసుకొని భావితరాలు ఆయన బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉదారి వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్, ఉదారి పోచయ్య, నిమ్మకాయల బాలకృష్ణ, సుదర్శన్, శ్రీధర్, రిత్విక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 2): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్‌లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎస్‌కే.సలీం, అహ్మద్‌ఖాన్, షేక్ సాబేర్ తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

### డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్‌ని సన్మానించిన

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 02)ః నూతన డీసీసీబీ డైరెక్టర్ గా నియమితులైన శ్రీ నేనావత్. కిషన్ నాయక్‌ని వారి నివాసంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి సన్మానించారు.

పిఎసిఎస్ ఖంఅఖి చైర్మన్ గా అపార అనుభవం ఉన్న కిషన్ నాయక్‌ని డీసీసీబీ డైరెక్టర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముక్తార్ షరీఫ్, రెడ్యానాయక్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, మురళి, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 02)ః గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ గాంధీ పార్క్ లో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, అనంత్ రెడ్డి, కల్యాడా నర్సింలు, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను బుధవారం సాయంత్రం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందన్నారు. పూలను పూజించే సాంప్రదాయం ఒక తెలంగాణలోనే ఉందని ఇది ఎంతో గర్వకారణం అన్నారు. మహిళలు బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , నారాయణ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , మోహన్ రెడ్డి , స్వప్న , అనిత , స్వరూప , సునీత , రాణి , ప్రత్యుష , అనుష , కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం వెంకటేశ్వర ఆలయంలో చోరీ

## దొంగను పట్టుకోవాలని గ్రామస్తుల రాస్తారోకో





అల్లాదుర్గం,మేజర్న్యూస్: అల్లాదుర్గంలోని ప్రసిద్ధ వెంకటేశ్వర ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్తులు గుర్తించారు. అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి హుండి పగులగొట్టి నగదుతో పరారయ్యారు. దీంతో ఆలయ పూజారి బుధవారం అల్లాదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దొంగను పట్టుకోవాలని రోడ్డుపై రాస్తారోకో

అత్యంత ప్రాచీన దేవాలయంలో చోరీ చేసిన వ్యక్తిని పట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలయ పూజారీ ప్రవీణ్ శర్మ, గ్రామస్తులు రాస్తారోకో చేశారు. గ్రామం నుంచి జాతీయ రహదారి సర్వీసు రోడ్డు వరకు ర్యాలీగా వెళ్లి, రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తి చెప్పులను ధరించి ఆలయంలోకి ప్రవేశించాడని, హుండిని పగులగొట్టి అందులో ఉన్న సుమారు రూ.30వేల నగదును అపహరించినట్లు చెప్పారు. ఎంతో పవిత్రంగా ఉంచే ఆలయంలోకి చెప్పులతో అపవిత్రం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగతనం జరిగిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా కన్పించాయని అన్నారు. ఈ ఆలయంలో ఇది మూడవ దొంగతనం అని, దొంగతనం చేసిన వ్యక్తిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మహాత్ముడి బోధనలు ప్రపంచానికే ఆదర్శం

- బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి
- పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం
- కాలనీల్లో ఘనంగా జాతిపితకు నివాళులు



జిన్నారం మేజర్ న్యూస్:మహాత్ముడి బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయమని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి అధికారులు సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గాంధీజీ బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయమన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ప్రధాన చౌరస్తాలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చైర్పర్సన్ రోజా బాలరెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్వో నర్సింలు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో సత్తా చాటిన జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు




జిన్నారం మేజర్ న్యూస్:జాతీయ స్థాయి క్రీడల్లో బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటి కోకో ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. గత నెల 29, 30 తేదీలలో వరంగల్లో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడల్లో పాఠశాల తరఫున అండర్ 14 విభాగంలో విద్యార్థులు నవ్య ప్రియాంషీ షీలా నందిని తన్మయి సుహానా రేణుక ఆస్వి శాస్త్రవి అద్భుత ప్రతిభను కనబరిచి ఛాంపియన్షిప్ సాధించారు. నిర్వాహకులు కోకో టీం సభ్యులకు ట్రోఫీతో పాటు మెడల్స్ ప్రధానం చేశారు. కాగా విద్యార్థుల ప్రతిభను పాఠశాల యజమాన్యం డైరెక్టర్ సతీష్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆదర్శమూర్తి మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం

## మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ఆదర్శమూర్తి మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మహాత్మా గాంధీ 155'వ జయంతి వేడుకల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని బీ.సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్ముడి విగ్రహానికి కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి స్థానికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు అహింసా మార్గంలో నడుస్తూ శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు. అదే మహాత్ముడికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశం గురించి గాంధీజీ కన్న కలల సాకారం కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి , కౌన్సిలర్లు గోపాలమ్మ , చంద్రయ్య , నర్సింహా రాజు , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , వెంకటయ్య , రమేష్ రెడ్డి , రాజ్ గోపాల్ , యువజన నాయకులు బషీర్ , కాలనీ వాసులు విశ్వనాథ్ , శ్రీనివాస్ , బీరప్ప, భాను , స్వామి , విజయ్ , వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

## విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ / జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు జడ్పీసీఈఓ జానకి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని తెలిపారు . స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించిందన్నారు. గాంధీజీ అందించిన పాఠాలు నేటికీ మనకు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు మన జీవితాలలో నేటికీ ఎంతో ప్రాముఖ్యంసంతరించుకున్నాయి. నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. మహాత్మా గాంధీ ద్వారా వచ్చిన మార్పులు, ఆయన ఆశయాల ప్రాముఖ్యతను వివరించారు. గాంధీ చెప్పిన సత్యం, అహింస మార్గాలు మన సమాజాన్ని ఎలా సక్రమంగా నడిపించాలో చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారి సంతానం దే : కౌన్సిలర్ నాగరాజ్ నాని



అందోల్ మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల పోషణ బాధ్యత కని పెంచిన కుమారుల దేనని, అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డ్ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు( నాని) అన్నారు, బుధవారం నాడు 12వ వార్డులోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన వయోవృద్ధుల పోషణ సంరక్షణ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఆయన దీనికి హాజరై ప్రసంగించారు, బాల్యంలో తల్లిదండ్రులు మనల్ని ఎలా పోషించా రో వారు వయోవృద్ధులైన తర్వాత ఆ బాధ్యత కుమారులు తీసుకొని వారిని ఏ కష్టాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు, దీనికోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక చట్టం తీసుకొచ్చిందన్నారు, కుమారులు తల్లిదండ్రులు వదిలేస్తే నేరుగా పోలీస్ స్టేషన్కు సంప్రదించవచ్చున్నారు, అలా చేస్తే న్యాయపరంగా అంతా చట్టమే చూసుకుంటుంది అన్నారు.